నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 24, డిసెంబర్ 2023
పేజీలు: 04



# ఓరుగల్లు ఎంపీ టికెట్‌పై నేతల గురి

## తెరవెనక పావులు కదుపుతున్న అశావాహులు?



వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:

పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలో హడావుడి మొదలైంది. ఆశావాహులు తెగ ఆరాటపడుతున్నారు. కానీ ఆ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అక్కడ ఇప్పటికే ఆశావాహులు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తుంటే, ప్రధాన రాజకీయ పార్టీలన్నీ గెలుపు వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి.. ఇంతకీ ఆ స్థానం ఏది..? ఆ స్థానంపై ఎందుకంత ఫోకస్ పెరిగింది..? టిక్కెట్ కోసం ఆరాటపడుతున్న ఆ నేతలు ఎవరు..? అన్నదీ ఆసక్తి రేపుతోంది. పోరాటాల పురిటిగడ్డ వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ ఫేవరెట్‌గా మారింది. ఎస్సీ రిజర్వ్ కేటాయించిన ఈ స్థానం నుండి పోటీ కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుని ఒక్క ఛాన్స్ అని వేడుకుంటున్నారు అశావాహులు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల్లో విపరీతమైన పోటీ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు ఈసారి విశ్రాంతి మిగతా 2లో..



# వల్మిడి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 23:

మండలంలోని వల్మిడి గ్రామంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవాల యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ పూజారులు వారికి ఆశీర్వచనం అందిం చారు. అనంతరం గూడూరు గ్రామంలో డా.చుక్కా రామ య్య ఫౌండేషన్ గూడూరు, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ మిగతా 2లో..



# మనుస్మృతిని దహనం చేద్దాం.. సమసమాజాన్ని స్థాపిద్దాం..

- కులనిర్మూలనా పోరాట సమితి పిలుపు
- రేపు 25న అచ్చంపేట అంబేద్కర్ విగ్రహం ముందు మను ధర్మ శాస్త్ర ప్రతులను దహనం
- కుల నిర్మూలన పోరాట రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదునూరి లక్ష్మీనారాయణ



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్ డిసెంబర్ 23:

గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాల ముం దు మనస్మూర్తిని దహనం చేద్దాం... సమ సమాజాన్ని స్థాపిద్దాం రండి అంటూ కుల నిర్మూలన పోరాట సమితి పిలుపునిచ్చింది. శుక్రవారం కుల నిర్మూలన పోరాట సమితి ఒక ప్రకటనలో తెలుపుతూ...నిమ్న జాతులు మిగతా 2లో..



# ఓరుగల్లు ఎంపీ టికెట్‌పై నేతల గురి

(మొదటిపేజీ తరువాయి..)

తప్పదనే ప్రచారం జోరు అందుకుంది. ఆయన స్థానంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. లేదంటే స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆయన కాదంటే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను బరిలోకి దింపే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీలో హాట్ హాట్ చర్చ జరుగుతుంది..

ఇక అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు వరంగల్ పార్లమెంట్ స్థానం ఆసక్తికర చర్చగా మారింది. ఈ నియోజవర్గ ఇంచార్జ్‌గా కొండా సురేఖను పార్టీ అధిష్టానం నిర్ణయించి పావులు కదుపుతోంది. ఈ స్థానం నుండి పోటీకోసం మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇదే పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలైన దొమ్మటి సాంబయ్య కూడా ఇదే స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండని పార్టీ అధిష్టానాన్ని వేడుకుంటున్నారు.. ఇంకొక వైపు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు ఉన్న అద్దంకి దయాకర్ కూడా ఇదే స్థానం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది. మరొక వైద్యుడు, ఒక సీనియర్ దళిత జర్నలిస్టు కూడా ఈ స్థానం నుండి పోటీకోసం కాంగ్రెస్ పార్టీ టికెట్ అభ్యర్థిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

ఇదిలావుంటే పొత్తులో బాగంగా కమ్యునిస్టు నేతలు కూడా ఈ స్థానం డిమాండ్ చేసే అవకాశం ఉంది. అయితే వరంగల్ పార్లమెంట్ స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందారు%®ా% కేవలం ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ స్థానం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లుగా సమాచారం%®ా% ఆ బలమైన దళిత నేత ఎవరూ..? ఎవరికి టిక్కెట్టు దక్కుతుంది అనేదీ ఆసక్తికరంగా మారింది.

ఇక భారతీయ జనతా పార్టీ నుండి మంద కృష్ణ మాదిగను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాతో సత్సంబంధాలు ఉన్న మందకృష్ణను వరంగల్ పార్లమెంటు స్థానం నుండి బరిలోకి దింపితే మాదిగలంతా గంప గుత్తగా బీజేపీ వైపు ఉంటారని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆశావాహులు ఆరాటపడుతున్నారు. కానీ ధన బలం, ప్రజాబలం కలిగిన నేతలను బరిలోకి దింపేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో మేధోమథనం జరుగుతున్నట్లు సమాచారం.

# మనుస్మృతిని దహనం చేద్దాం.. సమసమాజాన్ని స్థాపిద్దాం..





(మొదటిపేజీ తరువాయి..)

వేదాలు చదువరాదని, వినరాదని, చదివితే నాలు కలు తెగ్గోయాలని, వింటే చెవుల్లో సీసం కరిగించి పోయాలని మనుస్మృతి శాసించింది. నిమ్న జాతులు పైకొచ్చే అవకాశం లేకుండా అణగదొక్క బడేందుకు కారణమైన మనుస్మృ తిని ఒహిరంగంగా తగులబెడుతున్నానని మహా రాష్ట్రలోని మహద్ గ్రామంలో 1925 డిసెంబర్ 25 నాడు వేలాది మందిని సమీకరించి వారి ముందు మనుధర్మ శాస్త్రాన్ని తగులబెట్టడం జరిగిందన్నారు. ఆ మహాను భావుని ఆశ యాలు కొన సాగింపులో భాగంగా మనమంతా కలిసి డిసెంబర్ 25 నాడు అచ్చంపేట లోని అంబేద్కర్ విగ్రహం ముందు మనధర్మ శాస్త్ర ప్రతులను తగలబెట్టేందుకు కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కమిటి సభ్యుడు ముద్దునూరి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామం లోని అంబేద్కర్ గ్రంథాలయం. లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... -మనుధర్మ శాస్త్ర నియమాలు ఈ ఆధునిక భారత దేశంలో కూడా మూడు పూవులు ఆరు కాయలుగా విరజిల్లుతూ.. దళితుల జీవితాలను అతలాకుతలం చేస్తుందన్నారు. సెంట్రల్ యూనివర్శిటి లో పరిశోధన చేస్తున్న రోహిత్ వేములను కులం పేరుతో దూషించడమే కాకుండా, పందులను కాసుకుని బతికే తక్కువ కులం కొడుకులకు ఉన్నత చదువులెందుకని నానా దుర్భాష లాడి, చివరికి మానసిక వేదనకు గురి చేయడం వలన తన స్టడీ రూంలోనే ఉరి వేసుకుని చనిపోయాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలికను కామాందులు వెంటబడి తరుము తుంటే దేవుని గుడిలో దాక్కున్నా కూడా వదలకుండా రేప్ చేసి చంపేశారు. అగ్రకులాలు ఏర్పాటు చేసుకున్న మంచి నీటి కుండలోని నీరును త్రాగి నందుకు రాజస్థాన్ రాష్ట్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇందర్ మేఘవాల్ అనే విద్యార్థిని అతిధారుణంగా కొట్టి చంపారు ....కంచికచర్ల కోటేశు నుండి కల్వకోలు నామాల బాలస్వామి వరకు అగ్రకుల అహంకారులైన మనువాదులు ఎన్నో దారుణ మారణ కాండలు సృష్టించినా అడిగే దిక్కు లేకుండా పోయింది. అందుకే మనమంతా కలిసి మనువాదుల ఎత్తుగడలను ఎండగడుతూ... మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేద్దామని ఈ సంధర్భంగా ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లాలోని అంబేద్కర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, విద్యార్థులు, ఉపాధ్యాయాలు, దళిత,కుల సంఘాల నాయకులు, మేధావులు వందలాదిగా పాల్గొని విజయ వంతం చేయలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కులనిర్మూలనా పోరాట సమితి నాగర్ కర్నూలు జిల్లా నాయకులు మంతటి పర్వతాలు, ఎడ్ల సుల్తాన్, పెర్మల అనంతరాములు, సురేష్ లు పాల్గొన్నారు.



# వల్మిడి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

(మొదటిపేజీ తరువాయి..)

వారి సౌజన్యంతో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి పాల్గొని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, గంటా రవీందర్, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, సర్పంచ్ మంద కొమురయ్య, హెచ్‌ఎం, టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

















## ఆరూర్‌లో బృందావన క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి

# శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానము

**ఉమ్మడి మెదక్, నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం**

శ్రీ హరి హర బృందావన క్షేత్రం ఆలయంలో ముక్కోటి ఏకాదశి అంగరంగ వైభవంగా భక్తుల సందడితో ఆలయ ప్రాంగణము కిటకిటలాడింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చుట్టుపక్కల పట్టణాల నుండి గ్రామాల నుండి ఆ యొక్క శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకొనుటకు భారీ ఎత్తున భక్తులు దర్శించుకొనుటకు తరలి రావడం జరిగినది ఈరోజు శనివారము రావడం వలన శ్రీ వెంకటేశ్వరుని రోజున ముక్కోటి ఏకాదశి రావడం వలన భక్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఆ యొక్క భగవంతుడి వలన మేము ఇక్కడికి వచ్చినప్పటినుండి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉంటున్నామని భక్తులు కోరుకోవడం జరిగినది ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ హరిహర బృందావన క్షేత్రం శ్రీ వెంకటేశ్వర కాలభైరవ మందిరంకి వచ్చినటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మా వంతు మేము సేవా కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ యొక్క భగవంతుని దర్శించుకున్నట్టు ఏర్పాటు చేయడం జరిగినది భక్తులకు తీర్థ ప్రసాదములు మంచి నీటి సౌకర్యం కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు సర్పంచులు మాజీ సర్పంచులు మెంబర్లు మాజీ మెంబర్లు అందరమూ కలిసికట్టుగా ఉండి భక్తులకు సేవలందించడం జరిగినది ఇక్కడికి వచ్చినటువంటి భక్తులు కూడా ఇక్కడ అన్ని సౌకర్యాలు మంచి ప్రశాంతత చక్కటి వాతావరణం బాగుంటుందని కొని ఆడారు వచ్చినటువంటి భక్తులు కూడా మాకు చాలా సహకరించడం వలన మేము కూడా ఆలయం గ్రామం తరఫున సంతోషం వ్యక్తం చేస్తున్నాను ఆలయ కమిటీ సభ్యులు, బండల శివకుమార్, %వీూజ% అల్లం లలిత, ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్,మాజీ సర్పంచ్ పట్లోళ్ల బసవరాజ్, మాజీ ఉపసర్పంచ్ సదాశివుడు, మాజీ ఉపసర్పంచ్ %స్త్ర% లక్ష్మణ్ గౌడ్, మాజీ జనరల్ సెక్రెటరీ రవికుమార్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండురంగరాజు, మాజీ వార్డ్ మెంబర్ చల్మెద శంకర్ వార్డ్ మెంబర్స్, మల్లికార్జున్,,, కృష్ణ గౌడ్, నర్సింలు గౌడ్, బాల్ శెట్టి, అశోక్, విట్టల్,పెంటయ్య టీ జైపాల్, కె నాగరాజు, రవి, సిహెచ్ అనిల్, కుమ్మరి యాదయ్య, డాక్టర్ సోమ నాయక్ ఆలయకండి సభ్యులు గ్రామ ప్రజలు ,ఆలయ పూజారి రవిరంజన్ స్వామి, అమిద్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆరోగ్యవంతులుగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిది (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 23:**

జిల్లా ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ భగవంతుడిని వేడుకున్నారు.శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకోని వనపర్తి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంజిత్ గంగ్వార్ తో కలిసి ఆయన స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా ప్రతిష్టించిన దేవతా మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆలయ వ్యవస్థాపకులు అయ్యలూరి రఘునాథాచార్యులు వారికి ఆశీర్వచనం చేసి పంపారు.



## దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర

- **ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి.శ్రీనివాస్ జగత్ పల్లి, డిసెంబర్ 23:**

యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చెసుకొని విద్య,క్రీడలు,రాజకీయ రంగాలలో ఉన్నత స్థానాలకు చేరుకావాలనీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అకాంక్షించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రం లోనీ పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజన క్రీడల ఉత్సవాలను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే తూడి మేఘా వారు మాట్లాడుతూ యువత తమకు ఆసక్తి గల రంగాలలో ప్రావీణ్యం సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో నిర్వ హిస్తున్న జానపదనృత్యాలు,గేయాలు,పోస్టర్ తయారీ, కథారచన,ప్రకృత్వ,ఫోటీగ్రఫీ విభాగలలో మొదటి స్థానం సాధించిన ప్రతిభావంతులు రాస్తస్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొంటారన్నారు. బాలసదన్ బాలికల నృత్యం చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, ఎంపీపీ కిచ్చా రెడ్డి,యువజన,క్రీడల శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి,కౌన్సిలర్ లు, మహేష్, రాధాకృష్ణ,సత్యం సాగర్, పోలిటెక్నిక్ కాలశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్, విద్య శాఖ,క్రీడలుశాఖ, బాలసదన్ అధికారులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీతంపేటలో దుప్పట్లు, పరీక్ష ప్యాడులు పంపిణీ



- **అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ సేవ అధ్యక్షులు శెట్టి పోగు నాగరాజు ఆధ్వర్యంలో**

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23,చింతకాని,మాగి ముఖేష్ ప్రతినిధి:**

చింతకాని మండలం పరిధిలోని సితంపేట గ్రామంలో అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ సేవ అధ్యక్షులు శెట్టి పోగు నాగరాజు ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు వితంతులకు దుప్పట్లు విద్యార్థులకు పరీక్ష ఫ్యాడులు పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్ మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట రాంబాబు ముఖ్యఅతిథిగా రావడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న శేట్టిపోగు నాగరాజును అభినందించడం జరిగింది.అంబేద్కర్ సేవ సంస్థకు సబ్ ఇన్స్పెక్టర్ 5,000 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఇన్స్పెక్టర్ రాజేందర్ ని అంబేద్కర్ సేవ సంస్థ అధ్యక్షులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కి సర్పంచ్ నారపోగు కొండల్ రావు,ఎంపీపీ కోపురి పూర్ణయ్య,కన్నె పోన సీతారామయ్య, పాము నాగేశ్వరావు, కోత ప్పల్లి బసవయ్య గుండ్ల రాంబాబు, వెంకట్రా వు,బిక్షం, బుర్ర కోటేశ్వరరావు,బుర్ర వీరబాబు, శంతయ్య, కసిమాల బాబు రావు, పంబ శ్రీను, శ్రీనాథ్, యేసు,నవీన్ అవ్వల బాబు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23,మధిర,మాగి ముఖేష్ ప్రతినిధి:**

కీర్తిశేషులు అబ్బూరి రామకృష్ణ జయంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు.వారి అభిమానులు మరియు కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా అబ్బూరి రామకృష్ణ జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించిన వారి ధర్మపత్ని సంధ్యారాణి కి మరియు వారి అబ్బూరి యూత్ సభ్యులకు అభిమానులకు ఆత్కూరు గ్రామ ప్రజలకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత కృతజ్ఞతలు తెలియజేశారు.



## వనపర్తిలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

- **వనపర్తి, శ్రీరంగాపూర్‌లో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి దంపతులు**
- **ఆలయాలకు పోటెత్తిన భక్తులు..**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)- జి.శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 23:**

వనపర్తి జిల్లాలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. భక్తులు వేకువ జామునే బ్రహ్మ ముహూర్తాన ఆలయాల్లో ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గల శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి దంపతులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యలూరి రఘునాథచార్యులు మెగా రెడ్డి దంపతులకు ఆశీర్వచన చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు బ్రహ్మం, జయసుధ మధు గౌడ్, చీర్ల సత్యం, విభూది నారాయణ, కాగితాల లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ ఉంగలం తిరుమల్, ముఖ్య నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, యాపర్ల రామ్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి పాల్గొన్నారు.







# సేంద్రియ వ్యవసాయ రైతులుగా పేరొందాలి

■ జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్,(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:**

ఆరుగాలం కష్టంచే రైతులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భూసారాన్ని పరిరక్షించే సేంద్రియ వ్యవసాయ రైతులుగా పేరొందాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో రైతు సహాయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దినోత్సవం లో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని ప్రసంగించారు. రైతులు దీర్ఘ కాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భూసారాన్ని పరిరక్షిస్తూ సేంద్రియ వ్యవసాయంతో స్థిరాదాయం కలిగించే పంటలను పండించి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యవసాయం పండుగలా చేపట్టాలని కోరారు ఆత్మవిశ్వాసంతో అధిక దిగుబడులు సాధిస్తూ స్థిరాదాయం పొందే ప్రతి ఒక్క రైతును ప్రోత్సహిస్తూన్న ఆదర్శ రైతులకు రైతాంగానికి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లక్షలోపు వ్యవసాయం సేద్యం ఉన్న ఈ ప్రాంతం నాలుగు లక్షల 40వేల ఎకరాలకు చేరుకున్నదంటే ఈ ప్రాంతం ఇంటిల్లిపాది కష్టించి పని చేయడమే కారణంగా పేర్కొన్నారు. రెండు లక్షల 20వేల ఎకరాలు ఓరి సాగు చేయబడుతుండగా ఒక లక్ష ఎకరాలు మిర్చి మరో 60 వేల ఎకరాలు పత్తి సాగు చేస్తున్నారని మిగిలిన ఎకరాలలో చేపడుతున్నట్లు తమ దృష్టిలో ఉందన్నారు. భూమి తన శక్తిని కోల్పోకుండా భూసారాన్ని పరిరక్షించే బాధ్యత కూడా రైతుపైనే ఉన్నదన్నారు ఎరువుల వినియోగంతో జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నప్పటికీ మిర్చి పంటకు అధికంగా మందులు వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

రైతాంగం దీర్ఘకాలిక ప్రయోజనాలు దెబ్బ తినకుండా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు చేపట్టి రైతు స్థిరంగా వ్యవసాయం కొనసాగిస్తున్నప్పుడే ఆదర్శ రైతులుగా కీర్తింపబడతారని రైతాంగం ఆ దిశగా ముగ్గ చూపాలన్నారు. ఆదర్శ రైతు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగం కొరకు పోరాడిన దివంగత స్వర్గీయ మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 2001 నుండి ఈ రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ఆధారంగా రైతు ఆదాయం కొరకు పెట్టుబడి లో 50 శాతం ప్రభుత్వాలు భరించినప్పుడే రైతు నిలదొక్కుకుంటాడని అన్నారు వ్యవసాయ సేద్యంపై ఆసక్తి తగ్గుతున్నదని ఎరువులు వాడకం తగ్గించాల్సిన అవసరం ఉందని ప్రాణాలికపరంగా ఎరువులను తగ్గిస్తూ సేంద్రియ ఎరువుగా మారాలన్నదే తమ ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో నేటికీ ఎరువుల కొరత లేదని ఇది జిల్లా యంత్రాంగం ని అభినందించాల్సిన విషయం అన్నారు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను చేపడుతూ సేంద్రియ ఎరువుల తో వ్యవసాయం చేపడుతూ శాస్త్రవేత్త సలహాలతో సూచనలతో ఆర్థికంగా రైతు నిలదొక్కుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు. అనంతరం రైతులను సన్మానించారు. రైతుల కొరకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కలెక్టర్ తిలకించారు. అంతకుముందు రైతులు జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవి రెడ్డి, నరేంద్ర స్వరూప్, పద్మనాభరావు, కృష్ణారెడ్డి, జయశ్రీ, హరీష్, మోహన్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ మాలతి వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనారాయణ ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డి.యస్.సి.ని సత్వరం ప్రకటించాలి

- ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి
- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23,బోనకల్లు,మాగి ముఖేష్ ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు గాను ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ని సత్వరం ప్రకటించాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్స్ సత్వరం ప్రకటించేలా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేడు టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్షుడు భూపతి ప్రీతం అధ్యక్షతన జరిగిన కాంప్లెక్స్ కమిటీల ఎన్నికల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాంబాబు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, శ్రామిక ప్రజల సమస్య లను సానుకూలంగా పరిష్కరించాలని, పిఆర్సీని సాధ్యమైనంత త్వరగా ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఈ కుబేరులో పెండింగ్లో ఉన్న బిల్లుని విడుదల చేయాలని ఒకటో తేదీన వేతనాలు చెల్లించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని,కెజిబివి , గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై చొరవ చూపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ ,జిల్లా కమిటీ సభ్యులు సదా బాబు ,మండల నాయకులు ఎంసీఆర్ చంద్రప్రసాద్, కే రమేష్, పి గోపాలరావు ,పి నరసింహారావు జి చిన్న రంగారావు, టి లక్ష్మి, సీనియర్ నాయకులు నాగ మహేష్, కోటేశ్వరరావు, వి అరుణకుమారి ,ఆర్



మంజుష, కే పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కాంప్లెక్స్ కమిటీలు:** బోనకల్ కాంప్లెక్స్ కన్వీనర్ గా బి నరసింహారావు, జడ్.పి.హెచ్.ఎస్ బోనకల్, కో కన్వీనర్లుగా ఆర్ శ్రీనివాసరావు, డి అనిత ,జానకిపురం కాంప్లెక్స్ కన్వీనర్ గా జె కోటయ్య, కో కన్వీనర్లుగా ఎం నారాయణ, వి నాగమణి , కలకోట కాంప్లెక్స్ కన్వీనర్ గా వి మురళి, కో కన్వీనర్లుగా ఎం లవకుశ, నసీమా సుల్తానా ఎన్నికయ్యారు.



# వేణుగోపాలస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- ( నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 23**

అమ్రాబాద్ మండలం లోని మన్ననూరు గ్రామములో వేణుగోపాల స్వామి ఆలయంలో రుక్మిణి మండలి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి పూజలు నరసింహ చారి పూజారి పూజలు చేయగా శనివారం వైకుంఠంలో ఉత్తర ద్వార ప్రవేశం ఉంటుంది కనుక ఉత్తర ద్వార ప్రవేశం ద్వారా ఆలయంలో ప్రవేశించి మూలవిరాట్యులకు పూలమాలలు వేసి అర్చనలు చేసి మరియు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు జరిపించి వైకుంఠ ఏకాదశి విశిష్టతను వినిపించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు పిట్టల సురేష్,లావణ్య, మరియు పులిజాల శేఖర్ సరస్వతి అవసరమణా శోభ ప్రభావతమ్మ జయమ్మ తిరుమలాచారి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వనపర్తికి నేడు ముఖ్యమంత్రి సోదరుడి రాక..

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి, డిసెంబర్ 23:**

వనపర్తి అంటేనే అమితమైన ప్రేమ చూపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల్లో ఒకరైన కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి నేడు వనపర్తికి రానున్నారని రేవంత్ మిత్రమండలి జిల్లా అధ్యక్షులు గౌని వంశీధర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే పొట్టేళ్లతో మొక్కు చెల్లిస్తానని వనపర్తి శివారులో గల జెర్రిపోతుల మైసమ్మకు మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. అమ్మవారిని వేడుకున్న విధంగానే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మెగా రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సోదర సమానులైన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మొక్కు తీర్చేందుకు ఆయన సోదరుడు తిరుపతిరెడ్డిని అమ్మవారిని



దర్శించుకునేందుకు ఆహ్వానం పలికినట్లు ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి సోదరుల విద్యాభ్యాసం వనపర్తిలో కొనసాగడం వల్ల వారికి వనపర్తి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు చాలామంది స్నేహితులు, ఆత్మీయులు ఉన్నారని వారి కుటుంబంలో రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ వనపర్తి ప్రజలంటే వారి స్నేహితులంటే ఎనలేని ప్రేమ వారికి ఉందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక తోడ్పాటునందిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.